విజయదశమి శుభాకాంక్షలు

నల్లబెల్లి : బతుకమ్మతో ఎంపీపీ సునీత, ఇతరులు



సంగెం : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాయపర్తి : పెర్కవేడులో..



నర్సంపేట : వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటున్న మహిళలు



ఘనంగా సద్దుల బతుకమ్మ

నర్సంపేట, పర్వతగిరి, గీసుగొండ, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట, రాయపర్తి, వర్ధన్నపేట, రాయపర్తి, దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం మండలాల్లో ఊరూరా బతుకమ్మ సంబురాలు ఆదివారం నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుంచే ఇళ్లను అలంకరించుకుని తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి మహిళలు బతుకమ్మలతో బయల్దేరి నిర్దేశిత ప్రదేశాల్లో ఆడిపాడి నిమజ్జనం చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: కీర్తినగర్ కాలనీలో..



దుగ్గొండి : బతుకమ్మలతో మహిళలు



ఖానాపురం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పర్వతగిరిలో..



సంగెంలో..



నర్సంపేటలో..



నర్సంపేట : బతుకమ్మతో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మహిళలు



నల్లబెల్లి : విజేతలతో గుండాల మదన్‌కుమార్



దుగ్గొండి: బహుమతి అందిస్తున్న ఎస్సై పరమేశ్



రాయపర్తిలో..



చెన్నారావుపేట : తిమ్మరాయినిపహడ్‌లో..



నెక్కొండలో..

కార్యకర్తలను కాపాడుకుంటా

● మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్‌కాలనీకి, కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి దయాకర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొరిపిరాల గ్రామానికి చెందిన ఓరుగంటి వెంకన్న, అనూష కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. తదనంతరం మండల కేంద్రంలో ఓ పత్రికకు విలేకరిగా పని చేస్తున్న మచ్చ రాజును అతడి తల్లి పద్మ అనారోగ్యంతో మృతి చెందగా పరామర్శించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, మచ్చ సత్యం తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి దయాకర్‌రావు

రాష్ట్రంలో నర్సంపేటకు ప్రత్యేక స్థానం

ఖానాపురం : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవ తీసుకుని రాష్ట్రంలో నర్సంపేటకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని బాల్‌తండా, తదితర గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మళ్లీ గెలిస్తేనే మెడికల్ కళాశాల, ఆస్పత్రి, హార్టికల్చర్ సెంటర్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అవుతాయని తెలిపారు. ఇతర పార్టీలు గెలిస్తే నర్సంపేట మళ్లీ అభివృద్ధిలో వెనక్కు పోతుందని ఆందోళన వెలిబుచ్చారు. బీఆర్‌ఎస్‌కు ఓటేసి మరోసారి అధికారం అప్పగించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బత్తిని శ్రీనివాస్‌గౌడ్

'బీఎల్‌ఎఫ్'తోనే సమస్యల పరిష్కారం

నర్సంపేట : బీఎల్‌ఎఫ్ బలపర్చిన అభ్యర్థులను ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే ప్రజాసమస్యలు పరిష్కారమౌతాయని ఎంసీపీఐ(యూ) అభ్యర్థి పెద్దారపు రమేశ్ తెలిపారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో రమేశ్ మాట్లాడారు. మోసపూరిత హామీలతో ప్రజలను ఓట్లు దండుకునేందుకు బూర్జువా పార్టీలు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. బూర్జువా పార్టీల తప్పుడు విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, ఉచితాల పేరుతో అధికారంలోకి వచ్చి కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అభివృద్ధిగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోని పాలకులు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలపై భారాలు వేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపాన్ని ప్రజల్లో బట్టబయలు చేయాలని శ్రేణులను కోరారు. ప్రజాసమస్యల పరిష్కారం, సామాజిక న్యాయమే ధ్యేయంగా పని చేస్తున్న బీఎల్‌ఎఫ్ బలపర్చిన ఎంసీపీఐ(యూ) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు, సీనియర్ నాయకుడు నాగెల్లి కొమురయ్య, డివిజన్ నాయకులు నాగలి భాస్కర్, కుమారస్వామి, రాజమౌళి, మహేశ్, వీరన్న, రాజేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దారపు రమేశ్

గోసంగి కుల సంఘం కార్యవర్గం ఎన్నిక

రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామంలో గోసంగి కుల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంద రమేశ్, యూత్ అధ్యక్షుడిగా మంద శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా మంద ఎల్లయ్య, యూత్ ఉపాధ్యక్షుడిగా మంద నరేశ్, ప్రధాన కార్యదర్శిగా మంద రాజు, కోశాధికారిగా మంద శ్రీనివాస్, యూత్ కార్యదర్శిగా మంద రవీందర్, యూత్ కోశాధికారిగా మంద శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మండల సారంగం, మంద నాగరాజు, మంద రవీందర్, మంద శ్రీధర్, మంద శ్రీనివాస్, మంద భాస్కర్, మంద యాకయ్య, మంద చింటు, మంద స్వామి, మంద సతీశ్, మంద సురేశ్, మంద సునీల్ తదితరులు పాల్గొన్నారు.



గోసంగి కుల సంఘం నాయకులు

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

రాయపర్తి : మండలంలోని జయరాంతండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఝాన్సీరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, తిరుమల కృష్ణమాచార్యులు, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

దుబాయిలో సద్దుల బతుకమ్మ



వర్ధన్నపేట : బతుకమ్మ వేడుకలను ఆదివారం దుబాయిలోని డిస్కవరీ గార్డెన్స్‌లో వర్ధన్నపేట వాసులు ఆత్మకూరు అనూష, ఆత్మకూరు సంహిత కృష్ణ, విజిరెడ్డి, యాంకర్ శివజ్యోతి ఘనంగా జరుపుకున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



చెన్నారావుపేట : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పాస్ట్రేట్ చైర్మన్లు రెవరెండ్ బాబురావు, సహోదర్ తెలిపారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం కోతకాల, కృతజ్ఞతార్పణల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు, సహోదర్ మాట్లాడారు. దేవుడు చేసిన మేలు పట్ల ప్రజలు కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. నిత్యం దేవుడిని పూజించుట ద్వారా అత్యుత్తమ జీవనం సాగించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డికెన్లు దీపక్, ఇమ్మానియేలు, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్, పాస్రేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రెటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, అమ్మగారు స్వప్న, స్త్రీల మైత్రి సెక్రెటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డప్పులు, బ్యాగులు, బాటిల్స్ స్వాధీనం

వర్ధన్నపేట : ఓటర్లకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న డప్పులు, బాటిల్స్, బ్యాగులను ఆదివారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు మండలంలోని దివిటిపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు శివరాత్రి నిరంజన్ ఇంట్లో అధికారులు, సిబ్బంది ఆకస్మిక దాడులు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలో నిరంజన్ నివాసం నుంచి 3 డప్పులు, 165 బ్యాగులు, 224 బాటిల్స్ బాక్సులను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట : పట్టణంలోని పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గామాతకు వేద పండితులు నిశాంత్‌శర్మ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వార్డు మహిళలు పాల్గొని పూజ చేశారు. కార్యక్రమంలో కొలిమెర్ల శ్యాంసుందర్ రాధిక, నాగిశెట్టి ప్రవీణ్ ప్రణీత, రావుల స్వరూప, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, కోల పద్మ, శ్రీరామోజు రమ్య, మామిడాల కవిత పాల్గొన్నారు.



పూజ చేస్తున్న కౌన్సిలర్ పద్మ ప్రసాద్, భక్తులు

జాతీయ స్థాయిలో రాణించాలి

నల్లబెల్లి : గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి కోరారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ఆ పార్టీ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని మూడుచెక్కలపల్లిలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడాపోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే బీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రీడాసామగ్రి పంపిణీ చేసిందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పార్టీకి యువత అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ దేవ్‌నాయక్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి గన్నారం అఖిల్, నాయకులు దాసరి శ్రీకాంత్, మంజీలాల్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బానోత్ సారంగపాణి

స్వయం భూగణపతికి పూజలు



పూజ చేస్తున్న శ్యామల నర్సింహారెడ్డి దంపతులు

నెక్కొండ : సద్దుల బతకమ్మ పర్వదినం సందర్భంగా నటి, యాంకర్ శ్యామల, నటుడు దుర్గ నర్సింహారెడ్డి (కార్తీక దీపం ఫేమ్) దంపతులు నెక్కొండలోని చల్లా గోదాములో స్వయం భూగణపతి ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. గోదాముల (ఎఫ్‌సీఐ) యాజమాన్యం చల్లా శ్రీనివాసరెడ్డి, చల్లా లింగారెడ్డితో కలిసి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రత్యేకతను వారికి వివరించారు. గోదాముల్లో పని చేస్తున్న కార్మికులను ఆప్యాయంగా పలకరించి, దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బూర్గుపల్లి శ్రవణ్‌శాస్త్రి, సహజల్ యోజన్ శాస్త్రి, వరప్రసాద్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

'పెద్ది సుదర్శన్‌రెడ్డికే మద్దతిద్దాం'



సమావేశంలో మాట్లాడుతున్న శానబోయిన రాజ్‌కుమార్

దుగ్గొండి : నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పెద్ది సుదర్శన్ రెడ్డికి మద్దతిచ్చి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ కోరారు. మండలంలోని శివాజినగర్‌లో ఆదివారం నిర్వహించిన యూత్ మీట్‌లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం ఎమ్మెల్యే సొంత డబ్బుతో ఉచితంగా కోచింగ్ ఇప్పించారని తెలిపారు. ఫలితంగా చాలా మంది ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. 60 ఏళ్లలో చేయని అభివృద్ధి పనులు ఐదేళ్లలోనే పూర్తి చేశారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు లింగంపల్లి రవీందర్, మాలగాని రామారావు, యూత్ అధ్యక్షుడు నాగరాజు, రమేశ్, దామోదర్, తిరుపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.